

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 29 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 01 - అక్టోంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


### పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేత..

## ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ దుమారం



2

హాకీ మాజీ ఆటగాడి ఇంటిలో కొంత భాగం కూల్చివేసిన అధికారులు

1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో షాహిద్ సభ్యుడు

వారణాసిలోని ఆయన ఇంటిలో కొంతభాగం కూల్చివేత

### డి-కంపెనీ కొత్త అడ్డా సౌత్ ఇండియా...

## కేరళ కేంద్రంగా అంతర్జాతీయ డ్రగ్స్ దందా



2

దక్షిణ భారతాన్ని టార్గెట్ చేసిన దావూద్ ఇబ్రహీం సిండికేట్

కేరళను డ్రగ్స్ రవాణా కేంద్రంగా మార్చుకున్న మాఫియా

శ్రీలంక మీదుగా సముద్ర మార్గంలో భారీగా డ్రగ్స్ సరఫరా

ఉగ్రవాద కార్యకలాపాలకు డ్రగ్స్ దందా ద్వారా నిధుల సమీకరణ

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!



2


పారామిలిటరీ దళాలపై బాంబు దాడి

13 మంది మృతి, 32 మందికి పైగా గాయాలు

దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు

# "మంచి పాలనపై ప్రజలకు నమ్మకం పెంచండి"

## : మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




2లో

- అధికారం చేపట్టిన తర్వాత చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు బలంగా వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.
- ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై, తమ వ్యవహార శైలి ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు.
- గత ప్రభుత్వం పెంచిన చార్జీలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం 'ట్రూడౌన్' పేరుతో చార్జీలను తగ్గిస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.
- పెట్టుబడుల కోసం సీఐఐ సదస్సులో పాల్గొనేందుకు, అలాగే కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లను కలిసేందుకు లోకేష్‌తో కలిసి సీఎం ఢిల్లీ వెళ్లారు.
- అక్టోబర్ 16న కర్నూలులో జరిగే జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానించే అవకాశం ఉంది.

: అధికారం చేపట్టిన తర్వాత మనం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రదమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతి నుంచి ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు మిగతా.. 2లో

### సునామీ భయంతో వణికిపోతున్న

## అంతర్వేది స్థానికులు


10 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

2లో

అంతర్వేది తీరంలో సముద్రం దాదాపు అర కిలోమీటరు వెనక్కి వెళ్లిపోవడంతో స్థానికులలో సునామీ భయం నెలకొంది. అయితే, ఇది లో టైడ్ (తక్కువ పోటు) కారణంగా లేదా మాన్సూన్ సీజన్ ప్రభావం వల్ల జరిగి ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు.

: ఉవ్వెత్తున ఎగసి పడే అలలు, పర్యాటకులతో సందడిగా ఉండే సంద్రం వద్ద భయానక వాతావరణం నెలకొంది. సముద్రం అరకిలోమీటర్ వెనక్కి వెళ్లడంతో.. తీరంలో అడుగు పెడితే కాలు మోకాలి లోతు జిగట మట్టిలో కూరుకుపోతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేది పేరు వినగానే.. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు.. అక్కడున్న సముద్రం కూడా గుర్తొస్తుంది. సముద్రంలో గోదావరి వశిష్ఠ నది కలిసే మిగతా.. 2లో

### బడుగుల వంచనలో జగన్ దిట్ట...

## 'నా ఎస్సీ, నా బీసీ' అంతా బూటకం



2

బడుగు బలహీన వర్గాలను జగన్ ప్రభుత్వం వంచించిందన్న మంత్రి పార్థసారథి

కీలక పదవులన్నీ తన సామాజిక వర్గానికే ఇచ్చుకున్నారని ఆరోపణ

బీసీ నేత చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయడంలో వైసీపీ అడ్డంకులు

బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

అందుకే ప్రజలు 151 సీట్ల నుంచి 11కి పరిమితం చేశారని వ్యాఖ్య

## హైదరాబాద్‌లో తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరు మార్చిన ప్రభుత్వం




2

: హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఓ చోట పేరు మార్పు జరిగింది. తెలంగాణ సచివాలయం సమీపంలో ఉన్న తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును రాష్ట్ర ప్రభుత్వం మార్చింది.తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్పై కొత్త బోర్డును జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఇది చూసి నగరవాసులు ఆశ్చర్యపోతున్నారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ప్రతిపాదన

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ బుధవారం (సెప్టెంబరు 24న) జరిగిన సమావేశంలో మిగతా.. 2లో



## కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించారు: ఈటల రాజేందర్

ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ప్రశ్న

బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని వెల్లడి

కోర్టుకు వెళ్లవద్దని మంత్రులు చెబుతున్నారు.. వెళితే అభ్యంతరమేమిటని ప్రశ్న

# 'ఇంటింటా సంతోషాలు నిండాలి'

## తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం రేవంత్ బతుకమ్మ శుభాకాంక్షలు

- గౌరమ్మ దీవెనలు: ఇంటింటా సంతోషాలు నిండాలని ఆకాంక్ష.
- ఘనమైన బతుకమ్మ: తీరొక్క పూలతో బతుకమ్మలు తయారు చేయాలని కోరిక.
- ఆట పాటలతో: ఆడబిడ్డలందరూ ఆటపాటలతో సంబురాలు జరుపుకోవాలని విజ్ఞప్తి.
- సంస్కృతి ప్రతీక: బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు నిదర్శనం.

2లో




హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ తెలంగాణకే ప్రత్యేకమైన, అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ పండుగ సందర్భంగా తన సందేశంలో ఈ కింది విధంగా ఆకాంక్షించారు గౌరమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రంలోని ప్రతి ఇంటింటా సుఖసంతోషాలు, ఆనందాలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆడబిడ్డలందరూ తీరొక్క రంగుల పూలతో అత్యంత భక్తి శ్రద్ధలతో తయారుచేసే ఘనమైన బతుకమ్మలతో ఒకచోట చేరి, ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలను మరింత ఉల్లాసంగా, ఉత్సవభరితంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఇక్కడి ప్రజల సామూహిక జీవన విధానానికి నిదర్శనమని, ఇది ప్రకృతిని ఆరాధిస్తూ, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ప్రతీక అని ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా అభివర్ణించారు.

## 'ఆడపిల్లల జోలికి వస్తే చుక్కలు చూపిస్తా'..



2

: హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సజ్జనార్ మీడియాతో మాట్లాడారు.హైదరాబాద్ సీపీ గా తనకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. తనకున్న అనుభవంతో విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తా అని అన్నారు. టీం వర్క్‌కు మారుపేరు హైదరాబాద్ కమిషనరేట్.. హైదరాబాద్ పోలీసులు సెన్సేషనల్ కేసులు చేధించారు.. సీపీగా కొత్త సంస్కరణలు తీసుకు రావడానికి నా వంతు కృషి చేస్తానని చెప్పారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం...

## నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు



2లో

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మిగతా.. 2లో

### సినీ ప్రముఖులతో హైదరాబాద్

## సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ.. 'ఐబొమ్మ'కు షాక్!

- పైరసీ ముఠాల వెనుక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల హస్తం
- భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయబోమని హీరోల నిర్ణయం
- రిలీజ్‌కు ముందే సర్వర్ల నుంచి హెచ్‌డీ ప్రింట్ల చోరీ
- సైబర్ భద్రతను పెంచుతామని డిజిటల్ సంస్థల హామీ
- భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు

2లో



- త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామన్న పోలీసులు

హైదరాబాద్ : తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం మిగతా.. 2లో

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేత..

# ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ దుమారం

రోడ్డు విస్తరణలో భాగంగా ఒలింపియన్, హాకీ మాజీ ఆటగాడి ఇంటిలో కొంత భాగాన్ని అధికారులు కూల్చివేయడం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో రాజకీయ దుమారం రేపింది. ఈ కూల్చివేతపై కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు చేస్తుండగా, కూల్చివేతలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మాజీ ఆటగాడి భార్య స్పష్టం చేశారు. 1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో మహమ్మద్ షాహిద్ సభ్యుడు. 2016లో ఆయన మృతి చెందారు. షాహిద్ పూర్వీకుల ఇల్లు కచేరీ-సంధహా మార్గంలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు ఆ ఇంటిలోని కొంత భాగాన్ని బుల్డోజర్లతో కూల్చివేశారు. ఈ కూల్చివేతపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మశ్రీ మహమ్మద్ షాహిద్ ఇంటిని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసిందని, ఇది కేవలం ఇల్లు కాదని, దేశ క్రీడా వారసత్వానికి నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాశీలోని ప్రముఖులను అవమానించే బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ బుల్డోజర్ ప్రభుత్వానికి మానవత్వం, దేశ వీరులపై గౌరవం లేవని మండిపడ్డారు. అయితే ఈ కూల్చివేతకు సంబంధించి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షాహిద్ భార్య పర్వీన్ పేర్కొన్నారు. ఈ మేరకు తమకు నష్టపరిహారం కూడా అందిందని తెలిపారు.

## డి-కంపెనీ కొత్త అడ్డా సౌత్ ఇండియా...

# కేరళ కేంద్రంగా అంతర్జాతీయ డ్రగ్స్ దందా

భారత్‌లో ఉగ్రవాదాన్ని పెంచి పోషించేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో పనిచేస్తున్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డి-కంపెనీ) ఇప్పుడు తన మకాంను దక్షిణ భారతానికి మార్చింది. ముఖ్యంగా కేరళను అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు ప్రధాన కేంద్రంగా మార్చుకుని దేశ భద్రతకు పెను సవాల్ విసురుతోంది. నకిలీ కరెన్సీ రాకెట్‌ను భారత ఏజెన్సీలు సమర్థంగా అడ్డుకోవడంతో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చుకోవడం కోసం డి-కంపెనీ ఇప్పుడు పూర్తిగా డ్రగ్స్ వ్యాపారంపై ఆధారపడినట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటివరకు పంజాబ్ సరిహద్దుల ద్వారా డ్రగ్స్‌ను దేశంలోకి పంపిన మాఫియా, అక్కడ భద్రతా బలగాల నిఘా పెరగడంతో తమ వ్యూహాన్ని మార్చుకుంది. పాకిస్థాన్ నుంచి మాదకద్రవ్యాలను శ్రీలంకకు చేర్చి, అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేరళ తీరానికి తరలిస్తున్నారు. కేరళకున్న సుదీర్ఘ తీరప్రాంతం, అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంలో ఉండటం, స్థానిక వ్యవస్థలోని అవినీతి వంటి అంశాలు డ్రగ్స్ ముఠాలకు అనుకూలంగా మారాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఇటీవల నలుగురు జైలు అధికారులు ఖైదీలకు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడటం ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. దక్షిణ భారతంలో డి-కంపెనీ కార్యకలాపాలను దావూద్ ముఖ్య అనుచరుడైన హాజీ సలీం పర్యవేక్షిస్తున్నట్లు ఏజెన్సీలు గుర్తించాయి. కేరళలో బలమైన నెట్‌వర్క్‌ను నిర్మించుకున్న సలీం, ఇక్కడి నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాడు. ముఖ్యంగా మెథాఫెటమిన్ (మెత్) అనే డ్రగ్‌కు దేశవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉండటంతో కేరళను ఒక ట్రాన్సిట్ పాయింట్‌గా వాడుకుంటున్నారు. ఇక్కడికి చేరిన డ్రగ్స్‌ను రోడ్డు మార్గంలో తమిళనాడు, కర్ణాటక మీదుగా దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు సైతం తరలిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులను గంజాయి రవాణాకు వినియోగిస్తున్నట్లు కూడా సమాచారం ఉంది. ఈ దందా కేవలం దేశీయ సరఫరాకే పరిమితం కాలేదు. అంతర్జాతీయ కార్టెల్స్ సహాయంతో థాయ్‌లాండ్ వంటి దేశాలకు కూడా కేరళ నుంచి డ్రగ్స్ ఎగుమతి అవుతున్నాయి. ఈ అంతర్జాతీయ ఆపరేషన్ల కోసం డి-కంపెనీ నైజీరియన్లను వాడుకుంటోంది. ఇటీవల అండమాన్ నికోబార్ దీవుల్లో ఏకంగా రూ. 30,000 కోట్ల విలువైన మెత్ పట్టుబడటంతో ఈ మాఫియా సామ్రాజ్యం ఎంత పెద్దదో అర్థమవుతోంది. అయితే, ఈ భారీ నష్టం తర్వాత స్మగ్లర్లు తమ పద్ధతి మార్చుకుని, పట్టుబడకుండా ఉండేందుకు చిన్న చిన్న ప్యాకెట్లలో డ్రగ్స్‌ను రవాణా చేస్తున్నారని అధికారులు తెలిపారు.

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!

పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. బలూచిస్థాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ మహమ్మద్ కాకర్ ఈ దాడిని ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ పేలుడుకు ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహిస్తూ ప్రకటన చేయలేదు. అయితే, బలూచ్ తిరుగుబాటు గ్రూపులు తరుచూ భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుంటాయి. ఈ దాడిని బలూచిస్థాన్ ముఖ్యమంత్రి మీర్ సర్ఫరాజ్ ఖండించారు. ఇది ఉగ్రదాడి అని ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులు పిరికి చర్యల ద్వారా దేశం యొక్క సంకల్పాన్ని బలహీనపరచలేరని ఆయన అన్నారు. ప్రజలు, భద్రతా దళాల త్యాగాలు వృథా కానివ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

## సునామీ భయంతో వణికిపోతున్న అంతర్వేది స్థానికులు

మొదటి పేజి తరువాయి

పుణ్య ప్రదేశం అంతర్వేది. అందుకే పుణ్యక్షేత్రంగా, పిక్నిక్ స్పాట్ గా ప్రసిద్ధి చెందింది. కానీ.. అంతర్వేది తీరంలో సముద్రం 500 మీటర్లు (అరకిలోమీటర్ ) వెనక్కి వెళ్లింది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమి తిథులలో సముద్రం ఆటుపోట్లకు గురవుతుందంటుంటారు. కానీ.. ఆ తిథులు సమీపంలో లేకపోయినా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో ఏదో ప్రమాదం రాబోతుందంటూ గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. తీరంలో అడుగుపెడితే మోకాలి లోతు ఒండ్రుమట్టిలోకి కూరుకుపోతుందని తెలిపారు. సముద్రం ఇలా వెనక్కి వెళ్తే.. సునామీ వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకోవడంతో వారి భయం మరింత రెట్టింపయింది. ఒక్కో సందర్భంలో లో టైడ్ వల్ల కూడా సముద్రం వెనక్కి వెళ్లవచ్చని నిపుణులు చెప్తున్నారు. ఇది సుమారు 5 కిలోమీటర్ల వరకూ ఉండొచ్చంటున్నారు. మాన్సూన్ సీజన్ లో సముద్రం ఇలా వెనక్కి వెళ్లడం సహజమేనని, ఖచ్చితంగా సునామీ వస్తుందని చెప్పలేమన్నారు.

## బడుగుల వంచనలో జగన్ దిట్ట...

# 'నా ఎస్సీ, నా బీసీ' అంతా బూటకం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాలను తీవ్రంగా వంచించారని, 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ' అంటూనే వారికి తీవ్ర అన్యాయం చేశారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, జగన్ రెడ్డికి బలహీన వర్గాలపై ఉన్న ప్రేమ కూడా అంతేనని ఆయన ఎద్దేవా చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో కీలకమైన ప్రభుత్వ పదవులు, ఛైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల నియామకాల్లో జగన్ తన సొంత సామాజిక వర్గానికే పెద్దపీట వేశారని, ఈ విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. ఒక బీసీ నాయకుడైన చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసే విషయంలో వైసీపీ అడ్డుపడటమే వారి బీసీ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని పార్థసారథి విమర్శించారు. చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనను ఎందుకు అడ్డుకుంటున్నారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి సందర్భాల్లో అనేక కుటుంబాలకు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కట్టుబడి ఉందని పార్థసారథి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారి ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు. అదేవిధంగా, వివిధ వర్గాలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, గౌరవ వేతనాలను గణనీయంగా పెంచామని వివరించారు. చేనేత కార్మికులను ుకునేందుకు హ్యాండ్లూమ్ పరిశ్రమకు విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు ఏటా ఆర్థిక సహాయం అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులతో పాటు, పోలీస్, ఆరోగ్య శాఖల్లో వేలాది ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని పార్థసారథి గుర్తుచేశారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల వేలాది మంది బలహీన వర్గాల నేతలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో బలహీన వర్గాలపై జరిగిన దాడులు, అవమానాలను ప్రజలు గమనించారు కాబట్టే, 2019లో 151 సీట్లతో గెలిచిన ఆ పార్టీని 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలకు రక్షణగా నిలుస్తుందని, వారికి అన్యాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్ ప్రకటించారు: ఈటల రాజేందర్

కోర్టులో చెల్లవని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారని, కోర్టుకు వెళితే అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నానని ఈటల అన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చు పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోందని అన్నారు. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా రిజర్వేషన్ ప్రకటించారని విమర్శించారు. తమ పార్టీ తరపున శాసనసభలో, మండలిలో పూర్తిగా మద్దతు ఇచ్చామని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని అనవద్దని సూచించారు.

# "మంచి పాలనపై ప్రజలకు నమ్మకం పెంచండి"

మొదటి పేజి తరువాయి



సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ అంశాలపై చర్చించారు. సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. చేసిన పనులను ప్రజలకు చెప్పుకోవాలని ఆయన సూచించారు. అప్పుడే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. సమర్థ పాలనకు, అసమర్థ పాలనకు తేడాలు వివరించా లన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పార్టీ ప్రతినిధులు వ్యవహరించాలని ఆయన సూచించారు. కూటమిగా ఉన్నాం.. ప్రజలు మనకు అద్భుత విజయాన్ని కట్టబెట్టారని తెలిపారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. చేసిన పని చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజల్లో మమేకమే కాదు.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతి నిధుల వ్యవహార శైలితో పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్?చార్జీల పేరుతో విద్యుత్?చార్జీలను పెంచిందన్నారు. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్?పేరుతో విద్యుత్? చార్జీలను తగ్గిస్తోందని తెలిపారు. సోలార్?, విండ్? వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరిం చాలని సూచించారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఢిల్లీ బయలు దేరిన సీఎం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్?ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సీఐఐ పార్టనర్?షిప్?సమ్మిట్?కర్టెన్?రైజర్? కార్యక్రమానికి వారిద్దరు హాజరు కానున్నారు. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. విశాఖ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను చంద్రబాబు, లోకేష్?ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ కానున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఢిల్లీకి చేరుకున్నారు. ప్రధాని మోడీని కూడా కలిసే అవకాశం ఉంది. అక్టోబర్ 16న కర్నూలులో జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని మోడీని చంద్రబాబు ఆహ్వానించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలతో సీఎం భేటీ కానున్నారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు సీఐఐ సదస్సులో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు అమిత్?షాతో భేటీ కానున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే దిశగా వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చర్చలు జరిపే అవకాశం ఉంది. పలువురు కేంద్రమంత్రులను మంత్రి లోకేశ్? కలిసే అవకాశం ఉంది. రాష్ట్ర ఐటీ, విద్య రంగాలకు సంబంధించిన కేంద్ర సహకారంపై చర్చించనున్నట్లు తెలిసింది. ఒకే రోజు సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'ఆడపిల్లల జోలికి వస్తే చుక్కలు చూపిస్తా'..

మొదటి పేజి తరువాయి

ప్రతీ సిటిజన్ ఒక పోలీస్ ఆఫీసర్.. పౌరులకు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసుకు తెలంగాణ పోలీసులు మారుపేరు.. పీపుల్ వెల్ఫేర్ పోలీసుగా తయారు చేస్తామని కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఉంది.. పీపుల్ వెల్ఫేర్ పోలీస్ కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తామని అన్నారు. దాంతో పాటు నగరంలో మరో పెద్ద సమస్య డ్రగ్స్.. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం.. ఈగల్ టీంను కూడా మరింత బలోపేతం చేస్తాం.. ప్రభుత్వం కూడా డ్రగ్స్‌పై సీరియస్‌గా ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ పోలీసులు టాప్ ప్రయారిటీ డ్రగ్స్ నివారణే. దాంతో పాటు సైబర్ నేరాలపై కూడా దృష్టి పెడతాం. వృద్ధులు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ లాంటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బుల అత్యాశకు పోయి ఉన్న డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అలాంటి వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తాం. ఇక నుంచి బెట్టింగ్ యాప్స్‌పై కూడా ఫోకస్ ఉంటుంది.. ఎవరూ బెట్టింగ్ యాప్స్ ప్రోత్సహించొద్దు. కల్తీ ఆహారం, కల్తీ కల్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇలా అందరిపై నిఘా పెడతామనిఅన్నారు. ఆడపిల్లలు.. చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడితే ఊరికోము..ఉంటుంది. ఆడపిల్ల జోలికి వెళ్ళేటపుడు ఇంట్లో తల్లి పిల్లను గుర్తు తెచ్చుకోవాలి.. అలాంటి ట్రీట్మెంట్ ఇస్తాం.. ప్రజల వెంట హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారు.. ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.. అని సజ్జనార్ భరోసా ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై కూడా రివ్యూ చేస్తాం.. అనంతరం తదుపరి చర్యలపై ఆలోచిస్తామని అన్నారు. రౌడీ షీటర్‌లు జాగ్రత్తగా ఉండాలని మరోసారి హెచ్చరించారు.

## వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం...

## నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

## సినీ ప్రముఖులతో హైదరాబాద్

## సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ.. 'ఐబొమ్మ'కు షాక్!

మొదటి పేజి తరువాయి

చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం



వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది. ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పనితీరును వివరించారు. సినిమాలు థియేటర్లలోకి రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. డిజిటల్ మీడియా సంస్థల సర్వర్లలో ఉన్న బలహీనమైన సైబర్ భద్రతను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు సినిమాలను దొంగిలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని ఆధారాలతో సహా వివరించారు. ఈ మొత్తం వ్యవహారం తెలుసుకున్న డిజిటల్ మీడియా కంపెనీలు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసుకుంటామని, సర్వర్ల రక్షణ కోసం మరింత ఖర్చు చేస్తామని హామీ ఇచ్చాయి. తెలుగు సినిమా పరిశ్రమను కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషిని హాజరైన సినీ ప్రముఖులందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.

ఐబొమ్మకు షాక్!

పైరసీ ముఠా గుట్టురట్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఓటీటీ పైరసీ కంటెంట్ సైట్ అయిన 'ఐబొమ్మ' నిర్వాహకులను పట్టుకుంటామని చెప్పారు. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి, అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని, త్వరలో 'ఐబొమ్మ' నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తామని సీవీ ఆనంద్ వెల్లడించారు.

# హైదరాబాద్‌లో తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరు మార్చిన ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

తెలుగు తల్లి ఫ్లైఓవర్ను తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా పేరు మార్చడానికి సంబంధించి ఒక ప్రతిపాదనను ఆమోదించింది. ఈ ప్రతిపాదనను సాధారణ అజెండా అంశాలలో భాగం కాకుండా జనరల్ బాడీ సమక్షంలో ఆమోదానికి పెట్టారు. కమిటీ ఆమోదించిన మరొక ప్రతిపాదన GHMC ఔట్సోర్సింగ్ కార్మికులు, శానిటేషన్ కార్మికుల జీతాల ఖాతాలను ప్రైవేట్ బ్యాంకు ఖాతాలు తెరవడం, వాటితో పాటు ప్రమాద బీమా, జీవిత భీమా లాభాలను అందించే నిర్ణయం తీసుకోవడంపై చర్చించారు.

ఔట్సోర్స్ / శానిటేషన్ కార్మికులకు బ్యాంకు ఖాతాలను ఎంపిక చేసిన బ్యాంకులో తెరవాలని ఆదేశాలు జారీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మొత్తం 24 ప్రతిపాదనలను ఆమోదించింది, వీటిలో సీసీ రోడ్లు, భూ సేకరణ, వీధి దీపాల నిర్వహణ పొడిగింపు, వివిధ ఇతర నిర్మాణ పనులు ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో భాగంగా 1.1 కిలోమీటర్ల మేర గతంలో ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. హైదరాబాద్ లోని తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా మారుస్తూ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల నిర్ణయం తీసుకుంది. లోయర్ ట్యాంక్బండ్ నుంచి సెక్రటేరియట్ వరకు అనుసంధానమయ్యే ఈ ఫ్లైఓవర్ పేరు మార్పును గత వారం ఆమోదించారు.




హైదరాబాద్లో నిర్మాణంలో ఉన్న కొత్త ఫ్లైఓవర్లు

హైదరాబాద్ నగరంలో మొత్తం 53 ఫ్లైఓవర్లు ఉండగా, అందులో కీలకమైన వాటిలో తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ ఒకటని చెప్పవచ్చు. కొండాపూర్- గచ్చిబౌలి వరకు ఏర్పాటు చేసిన పీజేఆర్ ఫ్లైఓవర్ హైదరాబాద్ నగరంలో నిర్మించిన చివరి ఫ్లైఓవర్. నగరంలో మరికొన్ని ఫ్లైఓవర్లు , అండర్ పాస్లు నిర్మాణంలో ఉండగా, కొన్ని ఆమోదం పొందాయి. 1.65 కిమీ పొడవైన ఒవైసీ హాస్పిటల్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఉంది. 18.5 కిమీతో జెబిఎస్ - తుముకుంట ఫ్లైఓవర్ భారతదేశంలో అతి పొడవైనదిగా మారబోతోంది. 2.56 కిమీ పొడవైన నల్గొండ క్రాస్ రోడ్ - ఒవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఉంది. 6.4 కి.మీ పొడవైన ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో ఉంది. 1.2 కి.మీ పొడవైన అంబర్పేట ఫ్లైఓవర్ ఆమోదం పొందింది. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు నగరంలో 8 అండర్ పాస్ లు సేవలు అందిస్తున్నాయి.

# మరోసారి టారిఫ్ బాంబు పేల్చిన ట్రంప్.. ఈసారి వాటిపైన !!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ బాంబ్ పేల్చారు. "అమెరికా ఫస్ట్" అజెండా కింద భారీ టారిఫ్‌లను ప్రకటించారు. ప్రత్యేకంగా కలప (లంబర్), టింబర్ ఉత్పత్తులు, కిచెన్ క్యాబినెట్‌లు, బాత్రూమ్ వానిటీలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌లపై కొత్త సుంకాలు విధించనున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. ఈ నిర్ణయం దేశీయ కలప ఉత్పత్తిని ప్రోత్సహించి.. అమెరికా పారిశ్రామికతను పెంచడమే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయమని ట్రంప్ తెలిపారు.

కొత్త సుంకాల వివరాలు..

కొత్త నిబంధనల ప్రకారం సాఫ్ట్‌వుడ్ లంబర్, టింబర్ దిగుమతులపై 10 శాతం సుంకం.. కిచెన్ క్యాబినెట్‌లు, వానిటీలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌లపై 25 శాతం సుంకం అమల్లోకి రానున్నాయి. ఇవి అక్టోబర్ 14, 2025 నుండి అమలులోకి వస్తాయి. అయితే ట్రంప్ ఇటీవల ట్రూత్ సోషల్‌లో చేసిన ప్రకటనలో వచ్చే ఏడాది జనవరి 1 నుండి ఈ రేట్లు మరింత పెరగవచ్చని సూచించారు. క్యాబినెట్‌లపై 50 శాతం, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం వరకు అదనపు సుంకాలను విధించాలనే ఆలోచన ఉందని ఆయన వెల్లడించారు. అయితే ఫర్నిచర్ ధరలు ఇప్పటికే పెరుగుతున్న పరిస్థితిలో ఈ నిర్ణయం వినియోగదారులపై మరింత భారాన్ని మోపనుంది. 2025 ఆగస్టు నాటికి, గత సంవత్సరం ఇదే సమయంలో పోలిస్తే ఫర్నిచర్ ధరలు 4.7 శాతం పెరిగాయని బ్యూరో



ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ సమాచారం చెబుతోంది. ముఖ్యంగా లివింగ్ రూం, డైనింగ్ రూంల కోసం ఉద్దేశించిన ఫర్నిచర్ ధరలు గత 12 నెలల్లో 9.5 శాతం వరకు ఎగసిపడ్డాయి. ఇప్పుడు కొత్త టారిఫ్‌లు అమల్లోకి వస్తే ధరలు మరింత ఎగబాకే అవకాశముంది. వైట్‌హౌస్ ఈ చర్యలకు జాతీయ భద్రత కోణాన్ని కూడా జోడించింది. కలప ఉత్పత్తులు కేవలం వాణిజ్య అవసరాలకే కాకుండా రక్షణ రంగ కార్యకలాపాలకు కీలకమని వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ నివేదికలో పేర్కొన్నారు. ఆయన వివరించిన ప్రకారం, కలప యుద్ధ విభాగం మౌలిక వసతుల నిర్మాణంలో, మందుగుండు సామగ్రి రవాణాలో, క్షిపణి రక్షణ వ్యవస్థల్లో, అణు పునఃప్రవేశ వాహనాల థర్మల్ ప్రొటెక్షన్ సిస్టమ్‌లలో కూడా వినియోగించబడుతుందన్నారు.

అంతర్జాతీయ ప్రతిస్పందనలు..


చైనా, వియత్నాం వంటి దేశాలు అమెరికాకు ప్రధానంగా ఫర్నిచర్ సరఫరా చేస్తున్నాయి. 2024లో ఈ రెండు దేశాలు మాత్రమే 12 బిలియన్ డాలర్ల విలువైన ఫర్నిచర్‌ను అమెరికాకు ఎగుమతి చేశాయి. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లతో ఆ దేశాలపై నేరుగా ప్రభావం చూపనుంది. చైనా ఇప్పటికే స్పందిస్తూ, టారిఫ్ యుద్ధంలో ఎవరూ గెలవరని విమర్శించింది. ట్రంప్ ప్రకటనలతో అమెరికా ఫర్నిచర్ కంపెనీల షేర్ల మార్కెట్‌లో తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. ఇక ఇప్పటికే అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై 100 శాతం అదనపు సుంకాలను విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇది భారతీయ చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపనుంది. అంతే కాకుండా %ఎ1 దీ% వీసాల విషయంలో సైతం ట్రంప్ వైఖరి పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సంపాదకీయం

### హిందీ పెత్తనం కాదు, భాషా వైవిధ్యం కావాలి

త్రిభాషా సూత్రంపై మరోసారి విస్తృత రాజకీయ చర్చకు పరిస్థితులు పక్వమవుతున్నాయి. విద్యారంగ వాస్తవాలను నిశితంగా పరిశీలిస్తే ఏక భాషా విధానమే అమలవుతున్నట్లు స్పష్టమవుతుంది. ఆంగ్ల భాషలోనే విద్యా బోధన జరగాలన్న నిశ్చిత భావన సహజ వివేకానికి, విద్యపై విజ్ఞుల దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. మరింత ఘోరమైన విషయమేమిటంటే భాషా వైవిధ్యం నుంచి ఏక భాషా స్వామ్యానికి తిరోగమించడాన్ని రాజ్యవ్యవస్థే ప్రోత్సహించడం, పైగా ఆ తిరోగతిని ఆధునికతగా ప్రస్తుతించడం జరుగుతోంది! పాఠశాల బాలలకు మూడు భాషలు బోధించాలన్న విధానం అధికారికంగా త్రిభాషా సూత్రంగా సుప్రసిద్ధమయింది. 1968లో ఈ సూత్రానికి సర్వజనామోదం లభించింది. ఈ ప్రకారం పాఠశాల బాలలకు 'హిందీ భాషా రాష్ట్రాలలో హిందీ, ఇంగ్లీష్, ఆధునిక భారతీయ భాష (ఏదైనా ఒక దక్షిణాది భాషను) బోధించాలి; హిందీయేతర రాష్ట్రాలలో హిందీ, ఇంగ్లీషు ప్రాంతీయ భాషను బోధించాలి'. దక్షిణ భారతావనిలో హిందీ వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ త్రిభాషా సూత్రం ఆమోదం పొందింది. తొలుత రాధాకృష్ణన్ కమిషన్ (1948) ప్రతిపాదించిన ఈ త్రిభాషా సూత్రాన్ని విద్యావేత్త కొఠారి నేతృత్వంలోని తొలి విద్యా కమిషన్ అంగీకరించింది. దరిమిలా 1960లు, 1980ల్లో కేంద్రం రూపొందించిన ప్రథమ, ద్వితీయ జాతీయ విద్యా విధానాలలో ఈ త్రిభాషా సూత్రం భాగమయింది. త్రిభాషా సూత్రానికి హేతుబద్ధమైన ప్రాతిపదికలు ఉన్నాయి. భారత్‌లో అనేక భాషలు మాట్లాడతారు. ఒకటి కంటే ఎక్కువ భాషలలో మాట్లాడే వ్యక్తులు, జన సముదాయాలు అనేకమున్నాయి. సమున్నతమైన బహు భాషా సంస్కృతి వర్ధిల్లుతున్న దేశం మనది. భారతీయ అస్తిత్వంలో భాగమై భారతీయతను విశిష్టంగా నిర్వచిస్తున్న భాషా వైవిధ్యం కొనసాగేందుకు, ఆ భాషా బాహుళ్యాన్ని ప్రోత్సహించేందుకు మన విద్యా వ్యవస్థ ఒక ప్రధాన ఆలంబన కావాలి. బహు భాషల్లో విద్యాభ్యాసం ఆలోచనాశీలతను, చింతనాశక్తిని, సృజనాత్మకతను, విద్యాభివృద్ధికి, సామాజిక సహనానికి విశేషంగా తోడ్పడగలదనేందుకు శాస్త్రీయ రుజువులు ఉన్నాయి. మరి బహుభాషా సంస్కృతిని ప్రోత్సహించేందుకు, పరిపుష్టం చేసేందుకు త్రిభాషాసూత్రను అమలుపరచడం కంటే మరో మేలు మార్గం మరేముంది? బాలలు అంచెలంచెలుగా మూడు కంటే ఎక్కువ భాషలు నేర్చుకోవాలని, ఎన్ని భాషలు అదనంగా నేర్చుకుంటే మాతృభాష, ద్వితీయ భాషలో ప్రావీణ్యాలను పెంపొందించుకోవడం సులభతరమవుతుందని, అధ్యయన ప్రగాఢత సమృద్ధమవుతుందని భాషావేత్తలు, విద్యావేత్తల బృందం ఒకటి స్పష్టంగా చెప్పింది. మరి ఇప్పుడు త్రిభాషా సూత్రం ఎందుకు వివాదాస్పదమవుతోంది? జాతీయ విద్యా విధానం2020ని అమలుపరిచేందుకు తమిళనాడు ప్రభుత్వం సుముఖంగా లేక పోవడంతో ఆ రాష్ట్రానికి సర్వ శిక్షా అభియాన్ కింద ఇవ్వవలసిన నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. జాతీయ విద్యా విధానాన్ని అమలుపరిచి తీరాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ నిరాకరిస్తున్నారు. తమ పార్టీ మొదటి నుంచీ త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తూ వస్తోందని స్టాలిన్ అంటున్నారు.. తమ రాష్ట్రం ఎప్పుడూ పాఠశాల బాలలకు రెండు భాషల తమిళం, ఆంగ్లం బోధిస్తుందని ఆయన అన్నారు. త్రిభాషా సూత్రం ప్రకారం పాఠశాల విద్యలో మూడో భాషను కూడా బోధించి తీరాలన్నది హిందీ భాషను తమపై రుద్దేందుకు ఒక సాకు మాత్రమేనని ఆయన విమర్శించారు. స్టాలిన్‌తో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విభేదిస్తూ తమిళనాడు ప్రభుత్వం రాజ్యాంగానికి నిబద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. త్రిభాషా సూత్రం విషయంలో తాము కట్టుబడి ఉండాల్సిన యుక్తమైన రాజ్యాంగ అధికరణ, నిబంధన ఏమిటో చెప్పాలని కేంద్రమంత్రిని తమిళనాడు ముఖ్యమంత్రి అడిగారు. భావోద్వేగపూరితమైన వాద ప్రతివాదాలివి. అందునా వచ్చే ఏడాది తమిళనాడు శాసనసభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు పునః ప్రారంభమయినప్పుడు ఈ భాషా ఘర్షణ పార్లమెంటు లోపల, బయటా మరింత తీవ్రమయ్యే అవకాశమున్నది. త్రిభాషా సూత్రాన్ని ఆక్షేపించేందుకు, అనుమానించేందుకు డిఎంకె ప్రభుత్వానికి సహేతుకమైన కారణాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాఖ్య పాలనా విధానాన్ని తరచు ఉల్లంఘిస్తోంది. తమిళనాడు రాష్ట్ర గవర్నర్ భారతీయ జనతా పార్టీ పక్షాన నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను మోదీ సర్కార్ పదే పదే అక్రమంగా వినియోగించుకుంటుంది. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌ల నియమకాలకు యూజీసీ కొత్త మార్గదర్శక సూత్రాలు ఇందుకొక తాజా ఉదాహరణ. విద్యా విధానాల అమలు విషయంలో, అందునా బోధనా మాధ్యమం వంటి సున్నితమైన విషయమై రాష్ట్రాలు తమ నిర్దేశాలను పాటించేలా కేంద్ర నిధుల మంజూరును ఒక సాధనంగా ఉపయోగించుకోవడమనేది సమంజసమైన పాలన కాదు, కాబోదు. ఎందుకంటే అది రాజ్యాంగ విరుద్ధమైనది. సమాఖ్య స్ఫూర్తిని ఉల్లంఘించేది.

# బతుకు కథల రంగస్థలం.. ఫ్రీదా!



వారిలో ఒక్కొక్కరిదీ ఒక్కో వ్యథ. ప్రతి కథ లక్షలాది మహిళల జీవితాలకు ప్రతిబింబం. ఆ వెతలన్నిటినీ రంగస్థలం మీద ఆవిష్కరిస్తోంది ఫ్రీదా థియేటర్. ఈ నాటక సమాజంలో నాటకాలు రూపొందించేవారు, నటించేవారు... అందరూ దళిత మహిళలే. స్వయంగా ఎదుర్కొన్న లైంగికమైన, కులపరమైన హింసను వారు ప్రేక్షకుల ముందు ఆవిష్కరిస్తున్నారు. ఆలోచనలు రేకెత్తిస్తున్నారు. విషమ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని, తలెత్తుకు బతకడం ఎలాగో చెబుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న పల్లెటూరు. ఓ ఇంటి మేడ మీద వాడల్లోని మహిళలందరూ కూర్చున్నారు. వారి ముందు కొందరు అమ్మాయిలు నాటక ప్రదర్శన ప్రారంభించారు. తెరలు, లైట్లు, మేకప్ లాంటి హంగులూ, ఆర్భాటాలు లేకుండా... సాయంత్రపు వెలుతుర్లో సాగుతున్న ఆ ప్రదర్శన... ప్రేక్షకుల్లో భావోద్వేగాన్ని రేకెత్తిస్తోంది. చూస్తున్నంతసేపూ ప్రేక్షకులు ఆవేశపడుతున్నారు, ఆగ్రహిస్తున్నారు, కన్నీరు పెట్టుకుంటున్నారు. ఎందుకంటే ప్రతి నిత్యం వారు ఎదుర్కొంటున్న కష్టాలన్నీ ఆ నాటకం వారికి కళ్ళకు కట్టినట్టు చూపిస్తోంది. ప్రదర్శన పూర్తవగానే... అందరూ లేచి, ప్రదర్శనకారులైన మహిళల చుట్టూ మూగారు, వారిని హత్తుకున్నారు. 'మా బతుకుల్ని కళ్ళకుకట్టారు' అంటూ ఉద్వేగం నిండిన గొంతులతో అభినందించారు. "అక్కడే కాదు. ఫ్రీదా థియేటర్ కళాకారులు ఎక్కడ ప్రదర్శన ఇచ్చినా ఇలాంటి దృశ్యాలు సాధారణం. ఎందుకంటే ఈ నాటకాలకు ఆధారం ఊహలు కావు, ఆ కళాకారుల జీవితాలు" అంటారు అంగారిక గుహా. 'ఫ్రీదా థియేటర్' ఆవిర్భావం వెనుక ఆమె పాత్ర కీలకం.

### వాస్తవాలు తెలియాలని...

బెంగళూరుకు చెందిన 'మర్రా– మీడియా అండ్ ఆర్ట్స్ కలెక్టివ్' అనే ఎన్జీవోలో అంగారిక పని చేస్తున్నారు. కళలు, మీడియా అంశాలతో పాటు మురికివాడల్లో నివసించేవారిని, వీధి వర్తకుల్ని నిరాశ్రయులుగా చేయడం, పిల్లల్లో పోషకాహార లోపం, మహిళలపై హింస, అత్యాచారాలు తదితర అనేక సామాజిక సమస్యలపై ఆ సంస్థ వివిధ కార్యక్రమాలు చేపడుతూ ఉంటుంది. 2018లో... గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై కులతత్వంతో సాగుతున్న లైంగిక హింసకు బాధితులైన మహిళలను కలిసి, వారి వేదనలను తెలుసుకొని, నమోదు చేయడానికి ఆ సంస్థ తరపున అంగారిక, ఆమె సహోద్యోగిని అనూషి అగర్వాల్ కలిసి 22 రాష్ట్రాల్లో పర్యటించారు. "పురుషాధిక్యత, కులాధిపత్యం, వ్యవస్థల నుంచి న్యాయం జరగకపోవడం, సామాజికంగా అవమానాలు, కుటుంబ సభ్యులే వెలివేయడం... ఇలాంటి ఎన్నో సమస్యలు హింసకు గురైన గ్రామీణ మహిళలు, ప్రధానంగా దళిత వర్గాలకు చెందినవారు ఎదుర్కొంటున్నారనీ, తప్పంతా వారిదేననే కళంకాన్ని మోస్తున్నారనీ తెలుసుకున్నాక... మాకు నిద్ర పట్టలేదు. మొదట ఇష్టపడకపోయినా... తరువాత ఒక్కొక్కరూ నోరువిప్పి వారికి జరిగిన అన్యాయాలను చెబుతూ ఉంటే... 'మనం మనుషులుగానే బతుకుతున్నామా?' అనిపించింది. ప్రధానంగా మధ్యప్రదేశ్‌లోని కొందరు దళిత మహిళలు, బాలికలు వివరించిన విషయాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. ఈ సంఘటనలను ప్రభుత్వ యంత్రాంగాల దృష్టికి తీసుకువెళ్ళినా న్యాయం జరగదనీ, పైగా వారిపై గ్రామాల్లో వేధింపులు మరింతగా పెరుగుతాయనీ వారు చెప్పారు. కానీ ఈ వాస్తవాలు సమాజానికి తెలియాలి. ఊరూరా సమావేశాలు పెట్టి చెప్పడంకన్నా... వారే పాత్రలుగా తమ కథలను ప్రదర్శిస్తే మరింత ప్రభావవంతంగా ఉంటుందనిపించింది" అని గుర్తు చేసుకున్నారు అంగారిక. 'మర్రా' సంస్థలో ఒక భాగంగా... 'ఫ్రీదా థియేటర్' ఏర్పాటుకు అది నాంది.

### ఆత్మవిశ్వాసం పెరిగింది...

బెంగళూరులో నాటక ప్రయోక్త అనీష్ విక్టర్‌ను అంగారిక, అనూషి సంప్రతించారు. తాము మాట్లాడిన మహిళ అనుభవాల ఆధారంగా 'ఘ కర్ దేఖో' పేరుతో చిన్న ప్రదర్శనకు రూపకల్పన చేశారు. ఆ పాత్రలను మధ్యప్రదేశ్‌కు చెందిన బాధిత మహిళలతోనే నటింపజెయ్యాలనుకున్నారు. వారితో మాట్లాడారు. 2021 నవంబర్‌లో... ఇండోర్‌లో ఒక వర్క్‌షాప్ ఏర్పాటు చేసి, 11మంది మహిళలకు ప్రాథమికమైన శిక్షణ ఇచ్చారు. తొలి ప్రదర్శనను బాధితుల గ్రామాల్లోనే ఏర్పాటు చేశారు. "మేము కలిసిన మహిళల్లో ఒక్కొక్కరికీ ఒక్కో కథ. వారిలో ఒక మహిళను భర్త వదిలేస్తే... ఇళ్ళలో వంటలు చేస్తూ జీవిస్తూ ఉండేది. ఒక రోజు ఒక క్యాటరింగ్ ఆర్డర్ కోసం దూరంగా ఉన్న గ్రామానికి వెళ్ళింది. అక్కడ అగ్రకులాలకు చెందిన వ్యక్తులు ఆమెను బంధించి, రెండు రోజులపాటు అత్యాచారం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా మొదట్లో పట్టించుకోలేదు. చివరకు ప్రజాసంఘాల ఒత్తిడితో నిందితులను అరెస్ట్ చేశారు. వెంటనే వారు బెయిల్ మీద బయటికొచ్చారు. ఆమె మీద దుష్ప్రచారం మొదలెట్టారు. ఆమె జీవితం దుర్భరమైపోయింది. మా తొలి నాటకం ఆమె కథే. మేము వారి గ్రామానికి వెళ్ళినప్పుడు ఇంట్లోంచి బయటకురావడానికి కూడా భయపడింది. కానీ మా ప్రదర్శనలో తన పాత్ర తనే పోషించింది. "నేను ఒంటరిదాన్ని కాదు. నాలాంటివాళ్ళు ఎంతో మంది ఉన్నారు. నా బాధను ఇన్నాళ్ళూ ఎవరూ అర్థం చేసుకోలేదు. ఇప్పుడు ప్రపంచం ముందు ధైర్యంగా నిలబడ్డాను. నా కథను నా వైపు నుంచి నేనే చెబుతున్నాను. మా ప్రదర్శనను చూశాక... వాళ్ళు ప్రవర్తనల గురించి తప్పకుండా ఆలోచించి తీరుతారు" అని ఆ మహిళ చెప్పినప్పుడు... మాకు ఎంతో గర్వంగా అనిపించింది అంటారు అంగారిక. అలాగే మరో మహిళని ఆమె ఇంటినుంచి అపహరించి, అత్యాచారం చేసి, డెహ్రాడూన్‌లో అమ్మడానికి ప్రయత్నించారు. అక్కడినుంచి ఆమె తప్పించుకొని పారిపోయి వచ్చింది. కానీ ఇంట్లోవాళ్ళు రానివ్వలేదు. ఆమె తమతో ఉండడం అవమానంగా భావించారు. ఇదంతా తన తప్పేననే అపరాధభావంతో, సిగ్గుతో ఆమె జీవిస్తూ వచ్చింది. ఇప్పుడు... 'తప్పు నాది కానప్పుడు ఎందుకు భయపడాలి?' అనే ఆత్మ విశ్వాసం పెరిగింది అని ఆమె చెబుతున్నారు.

### బాధ్యతలన్నీ వారివే...

ఫ్రీదా థియేటర్ ప్రదర్శనలు విజయవంతం కావడంతో... రెట్టించిన ఉత్సాహంతో 'నజర్ కె సామ్నే' అనే నాటకాన్ని ఈ బృందం తయారు చేశారు. మహిళలపై లైంగిక హింస దీనిలో ప్రధానాంశం. ఈ నాటకాన్ని పంచాయతీ హాల్స్, సామాజిక కేంద్రాలు, గ్రామాల్లోని రచ్చబండలు, అవి అందుబాటులో లేనప్పుడు... పరిచయస్తుల ఇళ్ళలో ప్రదర్శించారు. "కులాధిపత్యంతో కూడిన హింస, పురుషాధిపత్య భావనలు నిత్య జీవితంతో విడదీయరానివిగా ఉన్న గ్రామాలనే ఎంచుకున్నాం. కొందరు ప్రదర్శనల్ని అడ్డుకున్నారు. దాంతో వాటిని వేరే చోటికి మార్చాల్సి వచ్చేది. కానీ నాటకం చూడ్డానికి మహిళలు తండోపతండాలుగా వచ్చేవారు. తమ బతుకుల్ని ఆ పాత్రల్లో చూసుకొనేవారు. పరిస్థితుల్ని ఎదిరించి నిలబడాలనే సంకల్పం, తప్పు చేయనప్పుడు దేనికీ భయపడనక్కర్లేదనే ధైర్యం వారిలో చూశాం. ఇప్పటివరకూ ఆ నాటకాన్ని మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో, ఢిల్లీలో యాభైకి పైగా ప్రదర్శనలు ఇచ్చాం. బ్యాంకాక్‌లో కూడా ప్రదర్శించాం" అన్నారు అంగారిక. ఇప్పుడు 'మర్జు అండ్ మౌనికా కీ కహానీ' అనే కొత్త నాటకం ప్రదర్శిస్తున్నారు. తమ భూమిని అక్రమించడానికి ప్రయత్నిస్తున్న ఒక పలుకుబడి ఉన్న వ్యక్తితో ఇద్దరు బాలికలు చేసే పోరాటాన్ని చూపించే రాజకీయ వ్యంగ్య నాటకం అది. ఇక... ఈ బృందంలో ప్రధానపాత్రధారులు అయిదుగురున్నారు. "ఒకప్పుడు గ్రామం దాటని ఈ మహిళల్లో పలువురు... నెలకు 15 నుంచి 20 రోజులపాటు ప్రదర్శనల కోసం వివిధ ప్రాంతాలకు వెళుతున్నారు. నగరాల్లో, మహిళా సదస్సుల్లో, అంతర్జాతీయ వేదికల్లో తమ కథను పరిచయం చేస్తున్నారు. దీనివల్ల ఆర్థిక స్థిరత్వం కూడా వారికి కలుగుతోంది. క్రమంగా బాధ్యతలు వారికే అప్పగిస్తున్నాం. సొంతంగా ప్రదర్శనలు నిర్వహించడం, లెక్కలన్నీ చూసుకోవడం మొదలు రంగాలంకరణ, మేకప్ లాంటివన్నీ వారు స్వతంత్రంగా చేస్తున్నారు. దీనికి 'మర్రా' సంస్థ అన్ని సహాయాలు అందిస్తోంది. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ స్ఫూర్తిని వ్యాప్తి చేయాలన్నదే మా ఆశయం" అంటున్నారు అంగారిక.

# కష్టాల జర్మనీకి కొత్త సారథ్యం




బహుముఖ సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతున్న జర్మనీ ఆదివారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మితవాదపక్షాల వైపు మొగ్గింది. 1990లో జర్మనీ ఏకీకరణ తర్వాత కనీవినీ ఎరుగని రీతిలో 83.5 శాతం పోలింగ్ నమోదు కాగా మధ్యేవాద మితవాదులైన క్రిస్టియన్ డెమాక్రాటిక్ యూనియన్ (సీడీయూ), క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సీఎస్‌యూ) పార్టీలు రెండింటికీ కలిపి 208 స్థానాలు వచ్చాయి. పోలైన వోట్లలో ఆ రెండు పార్టీలూ 28.6 శాతం గెల్చుకోగా, తీవ్ర మితవాద పక్షం ఆల్టర్నే టివ్ ఫర్ జర్మనీ (ఏఎఫ్‌డీ) 20.8 శాతంతో రెండో స్థానానికి చేరుకోవటం అందరినీ కలవర పరుస్తోంది. ఆ పార్టీకి 132 స్థానాలు లభించాయి. 2021తో పోలిస్తే దాని వోటింగ్ శాతం రెట్టింప యింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుచరగణం అత్యుత్సాహం ప్రదర్శించి జర్మనీ ఎన్నికల్లో జోక్యం చేసుకోనట్టయితే ఏఎఫ్‌డీ వైపు మరింత శాతం మంది మొగ్గుచూపేవారన్నది ఎన్నికల నిపుణుల అంచనా. ఇంతవరకూ పాలించిన కూటమికి నేతృత్వం వహించిన సోషల్ డెమాక్రాటిక్ పార్టీ (ఎస్‌పీడీ) 16.4 శాతం వోట్లతో, 120 సీట్లతో మూడో స్థానానికి పరిమితమైంది. కానీ పార్లమెంటులోని 630 స్థానాల్లో ప్రభుత్వం ఏర్పర్చటానికి కావాల్సిన 316 స్థానాలు సీడీయూ, సీఎస్ యూలకు లేవు గనుక అనివార్యంగా ఎస్‌పీడీతో చేతులు కలపాల్సి వుంటుంది. తమకు ప్రభుత్వంలో కొనసాగే ఉద్దేశం లేదని ఎస్‌పీడీ చెబుతున్నా అంతకుమించి దానికి వేరే ప్రత్యామ్నాయం లేదు. ఇప్పటికీ ప్రధాన స్రవంతి పక్షాల వైపే వోటర్లు మొగ్గుచూపుతున్నట్టు తేలినా వాటి బలం గణనీ యంగా పడిపోయిందని ఫలితాలు వెల్లడిస్తున్నాయి. యువత, మహిళలు ప్రధానంగా ఎస్‌పీడీ, గ్రీన్ పార్టీ, వామపక్షాల వైపు మొగ్గటం గమనించదగ్గ అంశం. యువతలో ఏఎఫ్‌డీ ప్రభావం కూడా పెరిగింది. ప్రాంతాలవారీగా చూస్తే గతంలో కమ్యూనిస్టుల ప్రాబల్యంవున్న తూర్పు జర్మనీ ప్రాంత రాష్ట్రాల్లో ఏఎఫ్‌డీ బలమైన శక్తిగా ఎదిగినట్టు కనబడుతోంది. పశ్చిమ ప్రాంతంలో సీడీయూ, సీఎస్ యూలు ఆధిక్యత సాధించాయి. తూర్పు, పశ్చిమ ప్రాంతాల మిశ్రమంగావున్న బెర్లిన్ ఒక్కటే ఇందుకు మినహాయింపు. అక్కడ వామపక్ష పార్టీకి అత్యధిక వోట్లు వచ్చాయి. ఈ ఫలితాలు వెల్లడిస్తున్న మరో కీలకాంశం దేశం ప్రాంతాలవారీగా విడిపోయిందన్నదే. తమను దేశంలో ద్వితీయ శ్రేణి పౌరు లుగా చూస్తున్నారని, వలసలను ప్రోత్సహిస్తూ తమ అవకాశాలను దెబ్బతీస్తున్నారని చాన్నాళ్లుగా పూర్వపు తూర్పు జర్మనీ వాసులు ఆగ్రహంతో ఉన్నారు. ఏఎఫ్‌డీ ఆ అసంతృప్తిని తనకు అనుకూలంగా మల్చుకున్నదని ఫలితాలు చెబుతున్నాయి. రెండో ప్రపంచ యుద్ధానంతరం చకచకా కోలుకుని సుస్థిర ఆర్థిక వ్యవస్థతో యూరప్ ఖండా నికే చుక్కానిగా నిలిచిన జర్మనీని గత కొన్నేళ్లుగా సమస్యలు చుట్టుముట్టాయి. ఇవి చాల్లేదన్నట్టు ట్రంప్ చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ప్రభుత్వం మైనారిటీలో పడటంతో గడువుకు ముందే ఎన్నికలకు పోవాలని చాన్స్‌లర్ ఓలోఫ్ షోల్జ్ గత ఏడాది నిర్ణయించారు. ట్రంప్‌నూ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌నూ ఎదిరించే సామర్థ్యం షోల్జ్‌కు లేదని 65 శాతంమంది వోటర్లు అభిప్రాయపడ్డారు. తన మాట వినని దేశాలపై భారీగా సుంకాలు విధించటం, నాటో కూటమికి చరమగీతం పాడటం తప్పదని బెదిరిస్తున్న ట్రంప్ వ్యవహారశైలితో వోటర్లు అసహనంతో ఉన్నారు. దానికి తోడు మ్యూనిక్ భద్రతా సదస్సుకొచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర మితవాద పక్షాలను దూరం పెడుతున్న యూరప్ దేశాలపై విరుచుకుపడటంతో అంతవరకూ మందకొడిగా సాగుతున్న ఎన్నికల ప్రచారానికి ఒక్కసారిగా జవసత్వాలొచ్చాయి. ఒకప్పుడు తమ దేశం సర్వనాశనం కావటానికి కారణమైన తీవ్ర మితవాద పక్షాలను వెనకేసుకురావటం ఎటూ మొగ్గని వోటర్లను ప్రభావితం చేసింది. పూర్వాశ్రమంలో సీడీయూ నాయకుడే అయినా సైద్ధాంతికంగా విభేదించి పార్టీకి దూరమైన ఫ్రెడరిక్ మెర్జ్ రెండేళ్లక్రితం అదే పార్టీ సారథ్యం స్వీకరించి సీడీయూని విజయతీరాలకు చేర్చారు. ఆయన ముందున్న సవాళ్లు తక్కువేమీ కాదు. రష్యా నుంచి తమకు ఎప్పటికైనా ముప్పు తప్పదని జర్మనీ భావిస్తోంది. ట్రంప్ వైఖరి చూస్తుంటే నాటో కూటమి అంతరించటం ఖాయమన్న సంకే తాలు కనబడుతున్నాయి. కనుకనే 'సాధ్యమైనంత త్వరగా' యూరప్ రక్షణకు ఏర్పాట్లు చేసుకోవా లని షుల్జ్ పిలుపునిచ్చారు. అందుకు దండిగా నిధులు కావాల్సివుంటుంది. ప్రస్తుతం నాటోకు యూరప్ దేశాలు చెల్లిస్తున్న మొత్తం 29వేలకోట్ల డాలర్లు. కానీ భారీయెత్తున బలగాలు, ఆయుధాలు సమీకరించాలంటే అదనంగా మరో 26 వేల కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే తప్ప రష్యాను యూరప్ దేశాలు సొంతంగా ఎదుర్కొనటం సాధ్యంకాదని నిపుణులు అంచనా వేశారు. యూరప్‌లో ఆర్థికంగా అగ్రస్థానంలోవున్న జర్మనీ ఇందులో అధిక మొత్తాన్ని భరించాల్సి వుంటుంది. ఇప్పుడున్న పరిస్థి తుల్లో అది సాధ్యమేనా? ఎందుకంటే ఎగుమతులపై ఆధారపడిన జర్మనీ ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ బహిరంగ మార్కెట్ వ్యవస్థలు ఇన్నాళ్లూ దన్నుగా నిలిచాయి. అమెరికా వైఖరితో ఆ శకం అంత రిస్తున్న సూచనలు కనబడుతున్నాయి. కనుక మారిన పరిస్థి తుల్లో రష్యాతో తాత్కాలి కంగానైనా అవగాహనకు రావటం ఎంతో ఉత్తమం. ఇన్నాళ్లూ అమెరికా అభీష్టానికి అనుగుణంగా ఉక్రెయిన్‌లో నైనా, మరోచోటైనా యూరప్ దేశాలు పావులు కదిపినందు వల్లే రష్యాతో శత్రుత్వం వచ్చింది. ఇకపై ఆ దేశాలు స్వతంత్రంగా వ్యవహరిస్తాయన్న అభిప్రాయం రష్యాలో కలిగించగలిగితే చాలా వరకూ సమస్యలు సమసిపోతాయి. ఈ విషయంలో యూరప్ దేశాలు వివేకంతో ఆలోచించాలి.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
బుధవారం- 01 - అక్టోబర్ - 2025

# “విజయదశమి ఉత్సవాలు సురక్షితంగా జరుపుకోవాలి %-% జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్”

అన్నమయ్య జిల్లా, క్రైమ్, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉత్సవ నిర్వాహకులకు ప్రత్యేక భద్రతా సూచనలు జారీ చేశారు.



### ప్రజలకు సూచనలు:

ఉత్సవ ఉరేగింపుల సమయంలో శాంతియుతంగా, క్రమబద్ధంగా పాల్గొనాలి. తోపులాటలు, అల్లర్లు, ప్రమాదకర చర్యలు చేయరాదు

పిల్లలు, వృద్ధులు, మహిళలు సురక్షిత ప్రదేశాల్లో ఉండేలా చూడాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో 112 నెంబర్‌కు కాల్ చేయాలి. ఉత్సవ నిర్వాహకులకు సూచనలు: ఉరేగింపు మార్గాలను ముందుగానే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసి ప్రజలకు తెలియజేయాలి. అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలి. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు చేయాలి. శబ్ద పరికరాలు అనుమతించిన స్థాయిలోనే వినియోగించాలి. మద్యపానం, కత్తులు, కర్రలు, ఇతర ప్రమాదకర వస్తువులు పూర్తిగా నిషేధం.


### పోలీసు శాఖ చర్యలు:

ప్రతి పట్టణం, గ్రామంలో ఉరేగింపు మార్గాలపై ప్రత్యేక పోలీసు పహారా. రద్దీ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ బృందాలు. ముఖ్య ప్రాంగణాల్లో మహిళా పోలీసులు మోహరింపు. సీసీ కెమెరాల ద్వారా పూర్తి నిఘా. త్యవసర సహాయ బృందాలు సిద్ధంగా ఉంచాం.

### జిల్లా ఎస్పీ సందేశం:

“విజయదశమి పండుగ అనేది మన సంస్కృతి, ఐక్యత, ఆనందానికి ప్రతీక. ఈ పండుగను అందరూ సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలి. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చు. కాబట్టి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించండి. ప్రతి ఒక్కరి భద్రత %-% ప్రతి ఒక్కరి బాధ్యత. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం మీతో ఉన్నారు. ఈ విజయదశమిని నిజమైన ఆనందోత్సవంగా మార్చుకోవాలని” జిల్లా ఎస్పీ తెలిపారు.

# జావెలిన్ త్రో ఛాంపియన్ కు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సన్మానం



కమలాపురం (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : కమలాపురం నగర పంచాయతీకి చెందిన యువ అథ్లెట్ షేక్ మహమ్మద్ సుఫియా అద్భుతం సృష్టించారు. ఏలూరు, రాజమండ్రి, చీరాలలో జరిగిన అండర్-14 జావెలిన్ త్రో పోటీలో 3 గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ అధ్యక్షుమగ షేక్ ఖాదర్ బాషా సహా పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వంతరి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలి..

మంత్రి సవితమ్మకు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం వినతి..

సానుకూలంగా స్పందించిన మంత్రి సవితమ్మ



అనంతపురం, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : వైద్య నారాయణుడు.. నాయీ బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. అతి త్వరలో ప్రభుత్వం నుండి జీవో వచ్చే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సుబ్రమణ్యం, అధ్యక్షులు వెంకటరంగయ్య, కార్యదర్శి శివశంకర్, గౌరవ సలహాదారులు శివప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, కోశాధికారి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్టీసీ శ్రీనివాసులు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే

బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

రాష్ట్ర ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్ష



అనంతపురం, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం బ్రేక్ దర్శనంలో తన సతీమణి శ్రీలక్ష్మితోపాటు సన్నిహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న వాహన సేవలో ఆయన పాల్గొన్నారు. సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న స్వామి వారిని దర్శించుకున్నారు. వాహన సేవ పూర్తయ్యే వరకు అక్కడే గడిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో కొలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఉత్సవలా సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా టీటీడీ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



# పరకాల పట్టణంలో కోరోకేర్ సెంటర్ ప్రారంభం




పరకాల (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : పరకాల పట్టణంలో సోమవారం కోరమాండల్ వారి కోరోకేర్ సెంటర్ ప్రారంభం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొనీ మాట్లాడుతూ రైతులకు పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా కోరకేర్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. రైతులకు కావలసిన ప్రతి ఒక్క పురుగు మందులు కోరకేర్ సెంటర్ లోనే అందుబాటులో ఉంటయని పరకాల ప్రాంత రైతులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల స్టోర్ మేనేజర్ మైన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ‘అనంత’...



అనంతపురం, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలో గల నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం కార్పొరేటర్ శేఖర్ బాబు, బిందుప్రియా దంపతులు మున్సిపల్ కార్మికులకు అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బూత్ కమిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ, క్రిస్టియన్, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, భూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్ నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు ఆసీఫ్, నాయకులు పాటిల్ తిమ్మారెడ్డి, రఘునాథ్ గౌడ్, శేఖర్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై డ్రోన్ సహాయంతో ప్రత్యేక డ్రైవ్ 60 టూ వీలర్స్ సీజ్..



అన్నమయ్య జిల్లా, క్రైమ్, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించడం వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ??జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ పర్యవేక్షణలో రాజంపేట పట్టణంలో మంగళవారం డ్రోన్ సహాయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అర్బన్ ఇన్స్పెక్టర్ బి. నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్, పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు. డ్రైవ్ సందర్భంగా పట్టణంలోని ముఖ్య కూడళ్లలో తనిఖీలు నిర్వహించారు. డ్రోన్ కెమెరా సహాయంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తున్న వాహనదారులను గుర్తించి, తక్షణమే ఆపి వాహనాలను సీజ్ చేశారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి 60 టూ వీలర్స్‌ను మైనర్ల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు.

### తల్లిదండ్రులకు కౌన్సెలింగ్..

మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన చిన్నారుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మైనర్ల చేత వాహనాలు నడపించడం తల్లిదండ్రుల నిర్లక్ష్యమేనని, దీని వల్ల పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ కారణంగా ఎటువంటి ప్రమాదం జరిగినా, వాహనం ఇచ్చిన తల్లిదండ్రులూ చట్టపరమైన ముద్దాయిలుగా పరిగణించబడతారని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ట్రాఫిక్ చట్టాలు, జరిమానాలు, శిక్షలు గురించి వివరించి అవగాహన కల్పించారు. “ప్రాణాలు ప్రమాదంలో పడే అలవాట్లకు తల్లిదండ్రులు, ప్రజలు తగినంత జాగ్రత్త వహించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి తప్పిదాలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని” అన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని ఏఎస్పీ పేర్కొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని, మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.





అన్నమయ్య జిల్లా, క్రైమ్, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మంగళవారం రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం, నేరాల నిరోధక చర్యలు, ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు పోలీసులు చేపడుతున్న చర్యలను ఎస్పీ మంత్రి కి వివరించారు. ముఖ్యంగా రవాణా భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. అలాగే, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించే దిశగా పోలీసు శాఖ తరపున సహకారం అందించనున్నట్లు ఎస్పీ తెలియజేశారు. క్రీడల ద్వారా యువతను మాదకద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాల నుండి దూరంగా ఉంచడం, సానుకూల దిశగా మలచడం అవసరమని సూచించారు. మంత్రి ఈ సందర్భంగా పోలీసు శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజా సేవలో పోలీసులు చూపిస్తున్న కట్టుబాటు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రవాణా శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని, భవిష్యత్తులో యువజన %-% క్రీడల రంగంలో కూడా సమన్వయం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగగా, జిల్లాలో ప్రజా సేవలు మరింత బలోపేతం అవుతాయని, సమన్వయంతో ముందుకు తీసుకెళ్లగలమన్న నమ్మకాన్ని ఇరువురు వ్యక్తం చేశారు.

# మహా రుద్ర యాగ కమిటీని సన్మానించిన సోదా రామకృష్ణ



పరకాల (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : పరకాల పట్టణం లో నవంబర్ 3 సోమవారం రోజున ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస మహా రుద్రయాగ మహోత్సవం ఏర్పాటు చేయగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ ని హనుమకొండలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన మహా రుద్రయాగ కమిటీ సభ్యులు, ఈ మహా రుద్ర యాగానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని యాగానికి కావలసిన సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తానని, కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్య క్రమంలో మహా రుద్ర యాగ కమిటీ సభ్యుడు శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఎర్రం లక్ష్మణ్, పిట్ట వీరస్వామి, పంచగిరి శ్యామ్, గందె రవి, ఆలయ డైరెక్టర్ తోట రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ పరిశ్రమలలో ఆయుధ పూజ వేడుకలు.



శ్రీసిటీ (కదిలించే వార్త )సెప్టెంబర్ 30: శ్రీసిటీలోని పలు పరిశ్రమలు మంగళవారం ఆయుధ పూజ వేడుకలను ఎంతో ఉత్సాహంతో, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నాయి. కంపెనీల ఉత్పత్తికి వినియోగించే పనిముట్లు, యంత్రాలు, వాహనాలను అలంకరించి పూజలు నిర్వహించారు. పరిశ్రమలను పువ్వులు, ముగ్గులతో కొత్త కాంతులీనేలా తీర్చిదిద్దారు. కార్మికులు భద్రత, శ్రేయస్సు ను కాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ఆయుధపూజను నిర్వహించారు. ఆధ్యాత్మికత, సంస్కృతీ సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించేలా శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ వేడుకలు చోటుచేసుకున్నాయి. కాగా మరికొన్ని పరిశ్రమలు బుధవారం ఆయుధపూజ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

# జిల్లాలో “శక్తి” టీమ్స్ విస్తృత అవగాహన కార్యక్రమాలు..

సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళా భద్రతపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దృష్టి..





అన్నమయ్య జిల్లా, క్రైమ్, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : జిల్లా ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళలు, యువత రక్షణ లక్ష్యంగా అన్నమయ్య జిల్లా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంగళవారం శక్తి టీమ్‌ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలు, గంజాయి ఇతర మాదక ద్రవ్యాల దుష్ఫలితాలు, మహిళా భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సామాజిక అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు లక్ష్యంగా పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఆర్థిక లావాదేవీల పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మవద్దని సూచన. ఓటీపీ, ఏపీకే ఫైల్స్ ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని గురించి వివరణ. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు, ఆరోగ్యంపై కలిగే తీవ్ర నష్టాలను వివరిస్తున్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి పౌరుడి పాత్ర గురించి ప్రచారం. గంజాయి వాడకం లేదా విక్రయం గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి. ప్రమాద సమయాల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉద్దేశించిన ‘శక్తి యాప్’ ప్రాముఖ్యత, దాని వినియోగాన్ని గురించి వివరిస్తున్నారు. మహిళలు, బాలికలు ధైర్యంగా తమ సమస్యలను పోలీసులకు చెప్పుకోవడానికి అనువుగా శక్తి టీమ్స్ అందుబాటులో ఉంటాయని హామీ. తక్షణ సహాయం కోసం దయల్ చేయాల్సిన హెల్ప్‌లైన్ నెంబర్లను (100, 112, 1930) ప్రచారం చేస్తున్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజల భద్రత కోసం కృషి చేస్తోందని, ప్రజల సహకారంతోనే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమాలలో పాల్గొని, సమాచారాన్ని వినియోగించుకొని, సురక్షిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా ప్రజలను కోరారు.

# అక్టోబర్ 1న యన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



అనంతపురం, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందనీ మరియు సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు మరియు అస్వస్థత, వితంతువులు వారి కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య, వైకల్యం ఉన్న వ్యక్తులకు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్య కారులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మరియు ధీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని మరియు వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2025 నెలకు సంబంధించి ఆనంతపురము జిల్లాలో 2,79,933 పింఛనుదారులకు రూ.124.77 కోట్లు ప్రభుత్వ నిధులు విడుదల చేయబడినవనీ, అక్టోబర్ నెల పెన్షన్లను 1వ తేదీన పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. అక్టోబర్ నెలకు సంబంధించి అక్టోబర్ 1వ తేదిన పించను పంపిణి ఉదయం 7.00 గంటలకు గ్రామ మరియు వార్డ్ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛనుదారుని ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయబడుతుంది. పింఛనుదారులు అక్టోబర్ 1వ తేదిన తమ తమ ఇంటి దగ్గరే ఉండి పించను మొత్తాన్ని పొందగలరని కోరడమైనది. ఎవరు కూడా పింఛను కొరకు సచివాలయాలకు గాని మరియు ఏ ఇతర కార్యాలయాలకు గాని వెళ్ళవలసిన అవసరం లేదు. మొదటి రోజే పించనుదారులందరికి పించను పంపిణీ చేస్తారు. ఎవరైతే మొదటి రోజు ఏదేని కారణం చేత పించను పొందలేదో వారికి రెండవ రోజు అనగా 02.10.2025 తేదీన గాంధీ జయంతి సెలవు దినము అయినందున పించను పంపిణీ 03.10.2025 తేదీన జరుగుతుంది. పించనుదారులు ఈ మార్పును గమనించి, 03.10.2025 తేదీన సచివాలయము దగ్గరకు వెళ్లి మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పించను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# అంజేరమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.

ప్రజలందరికీ ఎమ్మెల్యే దుర్గాష్టమి శుభాకాంక్షలు.



సత్యవేడు (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 :దుర్గాష్టమి శుభ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వడమాల పేట సమీపంలో కొలువై ఉన్న అంజేరమ్మ తల్లిని మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గాష్టమి రోజున అమ్మవారిని దర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు.సత్యవేడు నియోజకవర్గ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని దుర్గమ్మ తల్లిని వెడుకున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం, (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : కొత్తచెరువు మండలం మరియు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్.

# స్వామివారి ఆశీస్సులు తీసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



కదిలించే వారితో ధర్మవరం (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : ధర్మవరం పట్టణంలోని నవరాత్రుల సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దుర్గమ్మ ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం,పెద్దమ్మ తల్లి ఆలయం,పుట్లమ్మ దేవి ఆలయం, అంబాభవాని ఆలయాలను సందర్శించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

# పరకాల - హన్మకొండ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం


అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టి బోల్తా పడిన లారీ.


ప్రమాదం లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కు, మరో వ్యక్తి కీ తీవ్ర గాయాలు.

పరకాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి సొంత గ్రామం శాయంపేట మండలం పత్తిపాక కు వెళ్తుండగా ఘటన.

ఇద్దరి పరిస్థితి విషమం హాస్పిటల్ కు తరలింపు.

లారీ అతి వేగమే ప్రమాదానికి కారణమంటున్న స్థానికులు.








పరకాల (కదిలించే వార్త) సెప్టెంబర్ 30 : పరకాల మండలం కామరెడ్డిపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ ఆకుల రవీందర్, గొర్ల కాపరి పాలకుర్తి సాంబయ్య లు తీవ్ర గాయాల పాలయ్యారు. సోమవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పరకాలలో విధులు ముగించుకొని స్వగ్రామం శాయంపేట మండలం పత్తిపాక వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ రవీందర్ బైక్ ను, తహరాపూర్ నుండి పరకాల వైపు వస్తున్న లారీ కామరెడ్డిపల్లె ఎస్ బి ఐ బ్యాంకు వద్ద ఢీకొట్టింది. గొర్రెల గుంపును తప్పించబోయిన క్రమంలో గొర్రెల కాపరి పాలకుర్తి సాంబయ్యను తాకి పరకాల నుండి పత్తిపాక వైపు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రవీందర్ బైకును లారీ ఢీకొట్టడం జరిగినది. ఈ ప్రమాదంలో రవీందర్, గొర్రెల కాపరి సాంబయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ రవీందర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని పరకాల ఎస్ఐ విఠల్ సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

# మంత్రి సవిత పర్యటన వివరాలు



పెనుకొండ నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 : ఉదయం 09:00 గంటలకు రొద్దం మండలం చెరుకూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 03:00 గంటలకు పెనుకొండ లోని క్యా%శీ%పు కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం నుండి నూతనంగా డీఎస్సీ నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులకు మంత్రి సవితమ్మ చేతుల మీద సన్మాన కార్యక్రమం ఉండును.. కావున ఈ కార్యక్రమం కు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమం ను ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేయవలసిందిగా తెలియజేస్తున్నాము

# శ్రీ చింతల వెంకటరమణ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి





తాడిపత్రి, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 : తాడిపత్రిలోని శ్రీ చింతల వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సతి సమేతంగా ఆచార సాంప్రదాయాలు పాటిస్తూ శ్రీ చింతల వెంకటరమణ స్వామి, శ్రీ ఆనందవల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలను మంగళవారం సమర్పించారు. ఆలయ మర్యాదలతో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డికి పూర్ణకుంభంతో వేదమంత్రాలు నడుమ స్వాగతం పలికారు. నేటి నుంచి అక్టోబర్ 9వ తేదీ వరకు అంగరంగ వైభవంగా శ్రీ చింతల వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా దగ్గరుండి ఏర్పాలను సైతం పర్యవేక్షణ చేశారు. తాడిపత్రిని ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. అందుకు తాడిపత్రి ప్రజానీక సైతం సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంత ఉందన్నారు.

# మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదనే కోపంతో మేనమామ కొడుకుపై దాడి చేసిన మేనత్త కొడుకు

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 : మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదనే కోపంతో మేనమామ కొడుకుపై దాడి చేసిన మేనత్త కొడుకు

**వివరాలు :**

బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన కేశన్నపై స్వయాన అతని మేనత్త కొడుకైన సుబ్బారావు ఈరోజు స్థానిక పాతవూరులో కొడవలితో దాడి చేశాడు ఎడమ చేతికి రక్తగాయం కావడంతో కేశన్న స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రతీరోజు తాగడానికి డబ్బు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే భౌతికంగా దాడి చేయడం సుబ్బారావుకు పరిపాటిగా మారినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి ఈరోజు సాయంత్రం కూడా మద్యం కోసం డబ్బు డిమాండ్ చేశాడు ఇవ్వకపోవడంతో కొడవలితో దాడి చేశాడని... కేశన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు కేవలం ఇద్దరు సమీప బంధువుల మధ్య జరిగిన ఘటనేనని... కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు

# రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ని మర్యాదపూర్వకంగా పెనుకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు కలసిన నూతన సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పి సతీష్ కుమార్ .





పెనుగొండ కదిలించే వార్త, సెప్టెంబర్ 30 : రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ని మర్యాదపూర్వకంగా పెనుకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు కలసిన నూతన సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పి సతీష్ కుమార్ . ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి గురించి కలెక్టర్ తో చర్చించారు. అదేవిధంగా శాంతి భద్రతల గురించి ఎస్పీ తో చర్చించిన మంత్రి సవితత

# కొత్త రాజకీయ పొద్దుపొడుపు ఎప్పుడు

భారత దేశ రాజకీయాలు సంధి దశలో ఉన్నాయి. అయితే గత కొంతకాలంగా సంభవిస్తున్న పరిణామాలు భావి రాజకీయాల తీరుతెన్నులు మారబోతున్నాయన్న సంకేతాల నిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ శిబిరాల్లో కదలికలు అనేక ఊహాగానాలకు దారితీస్తున్నాయి. ఓట్ చోరీ ఆరోపణల తర్వాత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్ప కాంగ్రెస్‌లో మరో నేత కనపడడం లేదు. బీజేపీపై రాహుల్ తదుపరి ఆరోపణలు ఏమి చేయనున్నారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొని ఉంది. ఓట్ చోరీపై ఇప్పటి వరకూ రెండు సార్లు విలేఖరుల సమావేశం నిర్వహించి, ఆయన వెల్లడించిన అంశాలకు చాలా ప్రచారం లభించింది. రాహుల్ తదుపరి వదిలే హైడ్రోజన్ బాంబు గురించి కూడా ఆసక్తి వ్యక్తమవుతోంది. నిజానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో కంటే పార్టీ అధ్యక్ష పదవిని వదులుకున్న తర్వాతే రాహుల్ గాంధీ చాలా జాగ్రత్తగా తన వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకుంటూ వస్తున్నారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయయాత్ర రెండింటిలోనూ మేధావులు, ప్రజల దృష్టిని రాహుల్ విశేషంగా ఆకర్షించారు. డీలాపడ్డ కాంగ్రెస్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని సమకూర్చారు. రాహుల్ గాంధీ ఏమి చేస్తారన్న దానిపైనే తమ భవిష్యత్ ఆధారపడి ఉందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. భారత్ జోడో యాత్రల తర్వాత సామాజిక న్యాయంపై రాహుల్ దృష్టి సారించారు. శాస్త్రీయమైన కులగణన జరిపి వివిధ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్న డిమాండ్‌ను లేవనెత్తారు. మరో వైపు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతోందన్న భావనను కల్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మోదీ తీసుకుంటున్న అప్రజాస్వామిక నిర్ణయాలను, చేస్తున్న వ్యవస్థల హననాన్ని ఆయన ప్రశ్నిస్తున్నారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' సందర్భంగా రాహుల్ చేసిన విమర్శలు బాగా చర్చనీయాంశమయ్యాయి. నిన్నమొన్నటి దాకా కాంగ్రెస్‌కు వారసత్వమే గుదిబండగా కనిపించేది. అయితే ఇప్పుడు ఆ వారసత్వంపై నేతల ఆశలు చిగురిస్తున్నాయి. గత ఏడాది అహ్మదాబాద్ లోనూ, ఈ ఏడాది పాట్నాలోనూ నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల ద్వారా పార్టీకి పూర్వవైభవం తేవాలన్న ఆకాంక్షను పార్టీ కార్యకర్తల్లో రాహుల్ ప్రగాఢంగా రేకెత్తించారు. ఒకప్పుడు గుజరాత్, బిహార్‌లో జరిగిన ప్రజా ఉద్యమాలు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌ను దెబ్బతీసేందుకు కారణమయ్యాయి. 'మోదీ స్వంత రాష్ట్రంలో బీజేపీని ఓడించడం అవసరం' అని గత నెలలో గుజరాత్‌లో రాహుల్ ప్రకటించారు. గుజరాత్, బిహార్, ఒడిషాతో పాటు దేశమంతటా 'సంఘటన్ సృజన్ అభియాన్' పేరిట కాంగ్రెస్‌ను పటిష్ఠం చేసి, వ్యవస్థీకృత మార్పులు తెచ్చేందుకు రాహుల్ కీలక చర్యలు చేపట్టారు. అనేక రాష్ట్రాల్లో జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి నేతలతో రాహుల్ విడివిడిగా సంభాషిస్తున్నారు. డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలకు అభ్యర్థుల ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటామని చెప్పి వారిలో ఉత్సాహం నింపుతున్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికలో కూడా తొలిసారి ఏఐసీసీ పరిశీలకులను నియమించడం ఒక కీలక పరిణామం. పాట్నాలో ఒకప్పుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా ఉన్న, మహాత్మాగాంధీ ఎన్నో చరిత్రాత్మక పోరాటాలు ప్రారంభించిన 'సదాకత్ ఆశ్రమ్' నిన్న మొన్నటి వరకు పాడుపడిపోయి ఉండేది. ఇప్పుడు దానికి పూర్వ కళ వచ్చేసింది. ఇటీవల ఏఐసీసీ విస్తృత వర్కింగ్ కమిటీ సమావేశం ఇదే భవనంలో జరపడం కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కల్పించింది. ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఇద్దరూ కలిసి అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం కల్పించే మేనిఫెస్టోను (అతిపిఛ్‌డా న్యాయ సంకల్ప్) విడుదల చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలను చూస్తుంటే ప్రతిపక్షాల కార్యాచరణను ప్రధానంగా రాహుల్ గాంధీయే నిర్దేశిస్తున్నారని స్పష్టమవుతోంది. ఆయన లేవనెత్తిన సామాజిక న్యాయ ఎజెండాను ఇతర ప్రతిపక్షాలు కూడా స్వీకరించినట్లు కనపడుతున్నది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీయే నిర్ణయించి, మిగతా ప్రతిపక్షాలను తనకు మద్దతుగా సమీకరించగలిగింది. రాహుల్ నిర్వహిస్తున్న సమావేశాలకు ప్రతిపక్ష నేతలు అందరూ హాజరవుతున్నారు. ఈ దేశంలో ప్రత్యామ్నాయ నేత రాహుల్ తప్ప మరొకరు లేరన్న విషయమై ప్రతిపక్షాలు పెద్దగా విభేదించడం లేదు. ఆర్జేడీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది

# సౌదీలో చిక్కుకున్న నిజాంను వారం రోజుల్లో అనంతపురంకి తీసుకొస్తాం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ

ఆజాద్ నగర్ లోని నిజాం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శ

వీడియో కాల్ ద్వారా నిజాంకు ఎమ్మెల్యే దగ్గుపాటి, మంత్రి నారా లోకేష్ కార్యాలయం సిబ్బంది పరామర్శ

నిజాం కుటుంబానికి సీఎంఆర్ఎఫ్, సొంత ఇల్లు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం,కదిలించే వార్త, సెప్టెంబర్ 30 : ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లి అక్కడ చిక్కుకున్న అనంతపురం కు చెందిన నిజాంను వారం రోజుల్లో స్వస్థలానికి చేరుస్తామని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన నిజాం రెండు నెలల క్రితం ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లారు. అక్కడ ఓ ఇంట్లో డ్రైవర్ గా చేరిన తర్వాత వేధింపులు మొదలయ్యాయి. ఓనర్లు నిత్యం దాడి చేస్తూ చిత్రహింసలకు గురి చేశారు. చివరకు అతన్ని బయటికి నెట్టివేయడంతో సౌదీ లో కనీసం తినేందుకు తిండి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు ఒక వీడియో సందేశం ద్వారా తన ఆవేదనను వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి తనను రక్షించాలని వేడుకున్నారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందించారు. నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న నిజాం ఇంటికి టిడిపి నాయకులతో కలసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిజాం సతీమణి రేష్మ కు ధైర్యం చెప్పారు. వెంటనే తన స్నేహితుల ద్వారా సౌదీలోని జెడ్డాలో ఉన్న నిజాంను కలిసేలా చేశారు. అనంతరం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ వారికి నిజాంను అప్పజెప్పారు. జెడ్డా నుంచి సౌదీ రాజధాని రియాద్ కు నిజాంను తీసుకొచ్చారు. అక్కడ నుంచి అనంతపురం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని అంశాలు అధికారులతో



మాట్లాడారు. అయితే నిజాం ఎందుకు సౌదీకి వెళ్లారన్నా అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. గతంలో పదేళ్లపాటు సౌదీలో డ్రైవర్ గా పని చేసేవారని.. తిరిగి అనంతపురం వచ్చి ఇక్కడే ఉన్నారని తెలిపింది. ఇటీవల తమ కుమారుడికి కిడ్నీ ఆపరేషన్ చేయడం వలన 12 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయన్నారు. వీటిని తీర్చేందుకు మళ్లీ రెండు నెలల క్రితం ఆయన సౌదీకి వెళ్లినట్లు వివరించారు. ఈ సంఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వైద్య ఖర్చులకు అయిన సొమ్మును సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సొంత ఇల్లు కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిజాం ఇబ్బందుల గురించి తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ తన కార్యాలయ సిబ్బందిని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే నారా లోకేష్ కార్యాలయ సిబ్బంది కూడా నిజాంతో మాట్లాడారని ఎమ్మెల్యే తెలిపారు. కచ్చితంగా అతన్ని వారం రోజుల్లోపు అనంతపురం తీసుకొస్తామని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా



ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌస్ మోద్దిన్, రాయల్ మధు, సరిపుటి రమణ, సుధాకర్ యాదవ్, నారాయణస్వామి యాదవ్, బొమ్మినేని శివ, తాజుద్దీన్,జనబలం బాబా, ఫిరోజ్ అహ్మద్, చేపల హరి, ఇస్మాయిల్, పూల భాష, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాలికొచ్చిన పార్టీని గాల్లో కలిపిన ఏపీ ప్రజలు .

త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లులి

మూడు కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్ నిర్మాణం కు భూమి పూజ చేసిన మంత్రి సవిత



సోమందేపల్లి, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :సోమందేపల్లి : ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన రంగుల రెడ్డి, ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారన్నారు. గాలికొచ్చిన పార్టీని గాల్లోనే కలిపారని మంత్రి సవిత తెలిపారు., శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండలం బుస్సయ్య గారిపల్లి లో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు, 3 కోట్ల రూపాయలు నిధులతో 9 కిలోమీటర్లు నిర్మించనున్న నూతన రోడ్డు తో సోమందేపల్లి, గోరంట్ల మండలాల ప్రజలకు ఎంతో అనుకూలమవుతున్నారు, 2024 ఎన్నికల ప్రచారంలో బుసయ్య గారి పల్లి ప్రజలకు మాట ఇచ్చా నని, భూమి పూజ చేయడానికి మీ ఊరికి వస్తా అని నాడు హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం నేడు భూమి పూజ చేశానన్నారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన రంగుల రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు, నేను అధికారంలోకి వస్తే పోలవరం పరుగులు పెట్టిస్తా, మెగా డీఎస్సీ విడుదల చేస్తా, సిపిఎస్



రద్దు చేస్తా అంటూ ఎన్నో మాటలు పలికారని, అవన్నీ కేవలం మాటలకే పరిమితమయ్యాయని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు, 2024 లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీతో గెలిపించి, గాలికొచ్చిన పార్టీని గాలికే పంపారని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పార్టీ ప్రతిచోట భూమి పూజలకే పరిమితమయ్యారని, గాలిలోనే తిరుగుతూ ప్రజలకు గాలి మాటలు చెప్పారని, వారు వదిలేసిన పనులను కూటమి ప్రభుత్వం కేవలం 16 నెలల్లోనే పూర్తి చేసిందన్నారు, ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకూడదని ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నరన్నారు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఈ పథకం ఇచ్చామని, దీపం 2 కింద ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని, స్త్రీ శక్తి పథకం కింద ప్రతి ఆడపడుచుకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామన్నారు, నేడు ప్రతి పుణ్యక్షేత్రానికి మహిళలు ఎంతో ఆనందంగా వెళ్లి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారని, ఇన్ని మంచి



పథకాలు పెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు బాగుండాలని ప్రజల కోరుకుంటున్నారు అన్నారు మంత్రి సవిత, త్వరలో అర్హులైన అందరికి పక్కా ఇళ్లు నిర్మిస్తామన్నారు.అనారోగ్యాల పాలైన పేద ప్రజలకు, జర్నలిస్టులకు ఇరవై ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ కల్పించిన ఏకైక ప్రభుత్వం కుటుంబ ప్రభుత్వం అని, ఓవైపు పోలవరం మరోవైపు అమరావతి అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విదేశాల నుండి పరిశ్రమలను తీసుకొస్తున్న ఘనత సీఎం చంద్రబాబుది అన్నారు, యువతకు మంచి భవిత ఇవ్వాలనే ఆలోచనతో విదేశాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు విరివిగా వచ్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం ద్వారా సూపర్ ఫైన్ రైస్ తో మంచి నాణ్యమైన భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ పేరిట మంచి యూనిఫారం, మంచి షూస్, బెల్టు, పుస్తకాలు అందించిన ఘనత మంత్రి, యువగల అధినేత నారా లోకేష్ ఔదార్యం అన్నారు, సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, కక్షలు, పోకుండా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ప్రజల సంతోషాలే ముఖ్యమని ముందుకు వెళ్తున్నారన్నారు, వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మెడికల్ కాలేజీల నిర్మాణం చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పి పి పి విధానం ప్రవేశ పెడుతుంటే దాన్ని లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం



చేశారు మంత్రి సవిత, మీరు ఎక్కడ చూసినా నేడు టోల్ గేట్లు, విమానాశ్రయాలు %ుశ్రా% విధానంలోనే నడుస్తున్నాయని, ఇవేమీ తెలియకుండా రంగుల రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని, ఎవరిని చెప్పినా ఏం చేసినా పోలవరం పూర్తి చేసి దాని ద్వారా రాయలసీమకు నీరు అందించి, ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా నిలబెట్టే సత్తా ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు గారిదన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# శక్తి స్వరూపిణి దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం బాగుండాలి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

పలు ఆలయాలు, మండపాలకు కుటుంబసభ్యులతో వెళ్లి అమ్మవారి దర్శనం

ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ప్రజలంతా సంతోషంగా పండుగ చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 : శక్తి స్వరూపిణి దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన మంగళవారం నగరంలో పలు ఆలయాలు, మండపాలకు వెళ్లిన అమ్మవారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ నగర్ లో స్త్రీ శక్తి మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్నారు. బోయవీధిలోని శ్రీనివాస హాస్పిటల్ వద్ద శ్రీ కృష్ణ భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్నారు. అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ జేఎల్ మురళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జేఎల్ మురళీతో పాటు బ్యాంక్ సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అక్కడ ప్రతి రోజు ఆధ్యాత్మికత చాటేలా కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అద్భుతంగా నృత్యాలు చేసిన చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పాతవూరు, కొత్తూరు అమ్మవారిశాలలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవిని దర్శించుకున్నారు. ఆలయ



నిర్వాహకులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఇంత పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9రోజుల పాటు జరిగే ఈ నవరాత్రి ఉత్సవాల్లో ఇంత పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆలయాల నిర్వాహకులు అన్ని చోట్ల ఆధ్యాత్మికతను చాటేలా ఏర్పాట్లు చేశారన్నారు. నవరాత్రుల సమయంలో అమ్మవారు తొమ్మిది రూపాలలో దర్శనమిస్తారని విశ్వసిస్తారన్నారు. అమ్మవారు శక్తికి ప్రతీక, కాబట్టి నవరాత్రులు భక్తి, శక్తి, సంస్కృతుల సమ్మేళనంగా జరుపుకుంటారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఏ పని చేపట్టినా ప్రజలకు విజయం చేకూరాలని ఆయన కోరుకున్నారు. అలాగే బుధవారం ఆయుధపూజను, గురువారం విజయదశమిని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710